అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్

సంపుటి :04 సంచిక : 338 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ బుధవారం జులై 02 2025 పేజీలు 06



## సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం

- తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం
- ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండగ వాతావరణానికి పింఛన్లే కారణమన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని విమర్శ
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ
- ప్రజావేదికలో డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచిన చంద్రబాబు

2

సింగయ్య మృతి కేసు..

## జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట

-రెండు వారాల పాటు తదుపరి చర్యలు నిలిపివేస్తూ హైకోర్టు స్టే
-కేసును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన జగన్
-సాక్ష్యాలు సమర్పించేందుకు సమయం కోరిన అడ్వకేట్ జనరల్
-జగన్‌పై అరెస్ట్ వంటి చర్యలు వద్దన్న ఉన్నత న్యాయస్థానం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. పల్నాడు జిల్లాలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో ఆయనపై తదుపరి చర్యలు తీసుకోకుండా రెండు వారాల పాటు స్టే విధిస్తూ న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



ఈ కేసుకు సంబంధించి తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

2

## తెలంగాణ జలాల విషయంలో వెనక్కి తగ్గేది లేదు:

-ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్
-గత పదేళ్లలో కేసీఆర్, హరీశ్ రావులే రాష్ట్రానికి నష్టం చేశారని ఆరోపణ
-2015 నాటి ఒప్పందమే తెలంగాణకు మరణశాసనంగా మారిందని తీవ్ర విమర్శ
-రాష్ట్ర నీటి హక్కుల కోసం రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని వెల్లడి
-ఏపీ ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటుంటే తెలంగాణ ప్రాజెక్టులు పట్టించుకోలేదని వ్యాఖ్య

2





## జగన్, వైసీపీ డ్రామాలను యువత గమనించాలి:

సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి

2

## వల్లభనేని వంశీకి భారీ ఊరట..

-వంశీకి నకిలీ పట్టాల కేసులో బెయిల్
-మొత్తం 10 కేసుల్లోనూ బెయిల్ రావడంతో విడుదలయ్యే అవకాశం
-షరతులతో బెయిల్ ఇచ్చిన నూజివీడు కోర్టు

2

వంశీ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ప్రభుత్వ పిటిషన్‌పై రేపు విచారణ జరపనున్న సర్వోన్నత న్యాయస్థానంవైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఒకేరోజు ఊరట, ఉత్కంఠ ఎదురయ్యాయి. తనపై నమోదైన అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించడంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైందని భావిస్తున్న తరుణంలోనే, ఆయన బెయిల్‌ను రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది.



## పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం

అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

కొత్త అధ్యక్షుడి ఎన్నిక విషయంలో పార్టీ అంతర్గత అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీలో పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. “రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరున్నా ఫర్వాలేదు. మన పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు, వాళ్లే మన బలం. నాయకత్వంలో ఎవరున్నా అందరూ ఐక్యంగా పనిచేయాలి” అని స్పష్టం చేశారు.రామచందర్‌రావు నాయకత్వంలో నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అందరూ సమష్టిగా పని చేసి రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు




2

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు

## బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

- హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచిన పట్టాభిరామ్
- ప్రముఖ ఇంద్రజాలికుడిగా, సైకాలజిస్టుగా గుర్తింపు
- వ్యక్తిత్వ వికాస ప్రసంగాలతో తెలుగువారికి సుపరిచితులు

2





సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీలో

## చరిత్ర సృష్టించారు.

2

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కొనసాగుతోంది. జిల్లాలోని మన్సూర్ నగర్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంత్రి నారాయణ ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి నెలా 1వ తేదీ పెద్ద పండుగలా పింఛన్ల పంపిణీ సాగుతుందని తెలిపారు.

# జగన్, వైసీపీ డ్రామాలను యువత గమనించాలి

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు రాకపోగా, ఉన్నవి కూడా తరలిపోవడంతో తీవ్రమైన నిరుద్యోగ సమస్య తలెత్తిందని, దాని ఫలితంగా సుమారు 2,400 మంది యువత ఆత్మహత్య చేసుకున్నారని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ (%ూజుజుణూ%) ఛైర్మన్ దీపక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వం యువతకు మేలు చేస్తుంటే ఓర్వలేక వైసీపీ నాయకులు వారిని రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వైసీపీ మూకల అసత్య ప్రచారాలు నమ్మి జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువత భవిష్యత్‌కు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

**జగన్ పాలనలో యువతకు తీరని ద్రోహం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని దీపక్ రెడ్డి విమర్శించారు. "ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి జగన్ నిరుద్యోగులను నిలువునా ముంచారు. ఆయన పాలనలో లక్షా 80 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రాన్ని వీడిపోయాయి. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ కంపెనీలతో పాటు చివరకు ఒక అండర్‌వేర్ కంపెనీని కూడా తరిమికొట్టారు. జగన్ ఒక ఆర్థిక ఉగ్రవాది అని వెళ్లిపోయిన కంపెనీలే అంటున్నాయి" అని ఆయన ఆరోపించారు. కేంద్రం చెప్పినా వినకుండా విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసి, దాదాపు రూ. 12,250 కోట్లు వినియోగించుకోకుండానే సంస్థలకు చెల్లించారని గుర్తు చేశారు. పోలవరం పనులు ఆపడం వల్ల రాష్ట్రానికి సుమారు రూ. 2 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని, ఈ మొత్తం గత ఐదేళ్లలో జగన్ డీబీటీ ద్వారా ఇచ్చిన దానికి సమానమని అన్నారు.

**కూటమి పాలనలో ఉద్యోగాల వెల్లువ**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువత భవిష్యత్‌పై దృష్టి సారించిందని దీపక్ రెడ్డి తెలిపారు. "ఇప్పటికే దాదాపు 9 లక్షల కోట్ల పెట్టుబడులపై పలు కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. కొన్ని సంస్థలు పనులు కూడా ప్రారంభించాయి. డీఎస్సీ ద్వారా 16,346 ఉపాధ్యాయ పోస్టులు, 6,100 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. సీడాప్, ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా ఇప్పటివరకు 82,736 మందికి ఉద్యోగాలు కల్పించాం. మరో రెండు నెలల్లో శిక్షణ పొందుతున్న 30 వేల మందికి కూడా ఉద్యోగాలు వస్తాయి" అని ఆయన వివరించారు. ఇన్ఫోసిస్‌తో ఒప్పందం చేసుకొని 2 లక్షల మంది యువతను విదేశాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

**నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట**

యువతలో నైపుణ్యాలు పెంచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీపక్ రెడ్డి అన్నారు. "2024-25 సంవత్సరానికి నైపుణ్యాభివృద్ధి కోసం రూ. 1,210 కోట్లు కేటాయించాం. లెర్నింగ్, స్కిల్లింగ్, జాబ్స్ అన్నీ ఒకేచోట ఉండేలా 'నైపుణ్యం' అనే కొత్త పోర్టల్‌ను త్వరలో ప్రారంభించబోతున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 100 స్కిల్ సెంటర్లు, 485 కళాశాలల్లో ఎంప్లాయిబిలిటీ స్కిల్ సెంటర్లు నడుస్తున్నాయి. కియా, హ్యుందాయ్ వంటి 162 పెద్ద కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని విద్యార్థులకు ఇండస్ట్రీలో శిక్షణ ఇప్పిస్తున్నాం" అని ఆయన తెలిపారు.

గతంలో టీడీపీ ఇచ్చిన 6 లక్షల యువనేస్తం పథకాన్ని వైసీపీ ఎగ్గొట్టిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసిందని దీపక్ రెడ్డి ఆరోపించారు. విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి, ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఏపీపీఎస్సీని భ్రష్టు పట్టించి అర్హులకు అన్యాయం చేశారని, రాష్ట్రాన్ని గంజాయి, మద్యంతో నింపారని మండిపడ్డారు. యువత ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని, వైసీపీ నేతల మాటలు నమ్మి కేసులపాలు కావద్దని ఆయన హితవు పలికారు

# వల్లభనేని వంశీకి భారీ ఊరట...

ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం రేపు విచారణ చేపట్టనుండటంతో వంశీ భవితవ్యం ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. వివరాల్లోకి వెళితే, ఏలూరు జిల్లా నూజివీడు కోర్టులో నమోదైన నకిలీ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి ఈరోజు నూజివీడు కోర్టు వంశీకి బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల విలువైన రెండు పూచీకత్తులు సమర్పించాలని, వారానికి రెండుసార్లు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని న్యాయస్థానం షరతులు విధించింది. ఈ కేసుతో కలిపి తనపై నమోదైన మొత్తం 10 కేసుల్లోనూ వంశీకి బెయిల్ లభించినట్లయింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదల కావడం ఖాయమని ఆయన వర్గీయులు భావించారు. అయితే, వంశీకి లభించిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై రేపు విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఒకవైపు కింది కోర్టుల్లో అన్ని కేసుల్లోనూ బెయిల్ లభించినప్పటికీ, మరోవైపు సుప్రీంకోర్టులో ప్రభుత్వ పిటిషన్ విచారణకు రానుండటంతో ఆయన విడుదల ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రేపటి విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాలపైనే వంశీ విడుదల ఆధారపడి ఉంది. గత ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లోని రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మైహోం భుజా అపార్ట్‌మెంట్‌లో వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆరోపణలతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. ఆ తర్వాత ఆయనపై వరుసగా మరికొన్ని కేసులు నమోదయ్యాయి. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ, కోలుకున్న తర్వాత తిరిగి జైలుకే తరలించారు. అప్పటి నుంచి ఆయన బెయిల్ కోసం ప్రయత్నిస్తూ రాగా, తాజాగా అన్ని కేసుల్లోనూ ఊరట లభించింది. అయితే, సుప్రీంకోర్టులో ప్రభుత్వ పిటిషన్ రూపంలో మరో న్యాయపోరాటం ఆయన ముందు నిలిచింది.

# పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం

కొత్త అధ్యక్షుడి ఎన్నిక విషయంలో పార్టీ అంతర్గత అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీలో పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. "రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరున్నా ఫర్వాలేదు. మన పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు, వాళ్లే మన బలం. నాయకత్వంలో ఎవరున్నా అందరూ ఐక్యంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు. రామచందర్‌రావు నాయకత్వంలో నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అందరూ సమష్టిగా పని చేసి రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మంగళవారం హైదరాబాద్ శివార్లలోని మన్నెగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పాలన, అవినీతితో రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఏమీ చేయడం లేదని కొందరు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఈ నిజాన్ని విమర్శకులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయం తామేనని, రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# చేవూరు, రావూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది

గుడ్లూరు,

చేవూరు,రావూరు ఆర్ ఎస్ కె పరిధిలోని గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం .ఈ కార్యక్రమంలో పంట సాగుదారుని హక్కు ధృవీకరణ పత్రం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఎవరయితే సెంటు భూమి వారి పేరు మీద కూడా లేకుండా ఉన్నా వారు భూమి ఉన్న వారి దగ్గర తాత్కాలికంగా భూమి తీసుకొని పంట సాగు సాగుచేయుచున్న సాగుదారునికి ప్రభుత్వం మరియు వ్యవసాయశాఖ నుండి లభించే సువర్ణావకాశం పంట సాగుదారుని హక్కు ధృవీకరణ పత్రం. పంట సాగుచేసే నిజమైన రైతుకి హక్కు కల్పించాలి అన్న ఉద్దేశ్యంతో సాగుదారుని హక్కు ధృవీకరణ పత్రం పద్ధకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. దీనిద్వారా కౌలు రైతు ప్రభుత్వం నుండి లభించే పంట నష్ట పరిహారం, పంట భీమా , అన్నదాత సుఖీభవ పథకం మరియు కొనుగోలు కేంద్రాల ద్వారా పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మన మండలానికి పంట సాగుదారుని హక్కు ధృవీకరణ పత్రంల టార్గెట్ ఈ సంవత్సరానికి 1092 ఇవ్వడం జరిగినది. కావున ఎవరైతే భూమి లేని కౌలు రైతులు భూ యజమాని తో అగ్రిమెంట్ చేసుకొని మీ మీ రైతు సేవా కేంద్రం నందలి గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించి గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా సిసిఆర్సి పొందవలసినదిగా



మనవి. కౌలు రైతులు ఈసదవకాశాన్ని సద్వినియోగించుకోవాలసినదిగా మనవి చేశారు. ఈకార్యక్రమములో గ్రామ నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు పి.రఘు , పి. శైలజ ఏఎంసి నుండి రెప్రజెంటేటివ్ అనీల్ మరియు రైతులు పాల్గొన్నారు.

# దేవనకొండ సబ్ యూనిట్ అధికారి సాయిబాబా గారిని బదిలీ ఆయన కారణంగా సన్మానించిన వైద్య సిబ్బంది

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఇటీవల కాలంలో బదిలీ అయిన సబ్ యూనిట్‌అధికారి మరియు ఏపీ ఎన్జీవో తాలూకా ప్రెసిడెంట్ అయిన ఆస్పర సాయిబాబా గారిని దేవనకొండ వైద్య సిబ్బంది మరియు వారి మిత్రులు రంగస్వామి శ్రీధర్ వెంకటేశ్వర్లు కృష్ణుడు మరియు జయలక్ష్మి లక్ష్మీదేవి రామక్క తదితరులు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ అందరి మన్నలు పొందినట్లు ఈ సందర్భంగా వారు మిత్రులు తెలియజేశారు ఇందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు ఆశలు ఏఎన్ఎంలు ఎంఎల్ఎ పాల్గొన్నట్లు వారు తెలియజేశారు



# సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం

ప్రతి నెలా ఒకటో తేదీన గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుందంటే, దానికి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లే కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా మలకపల్లిలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజావేదిక'లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు జీతాలు, లబ్ధిదారులకు పింఛన్లు సక్రమంగా అందని దుస్థితి ఉండేదని విమర్శించారు. తమ ప్రభుత్వం 'పేదల సేవలో' అనే కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తోందని తెలిపారు. కేవలం పింఛన్ల కోసమే ప్రభుత్వం ప్రతినెలా రూ. 2,750 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన వివరించారు. "రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకుంటాం. వైకాపా పాలనలో జరిగిన విధ్వంసం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. వ్యవస్థలన్నీ కుప్పకూలాయి, ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది" అని చంద్రబాబు ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, సంపద సృష్టించి, ఆ ఫలాలను పేదలకు పంచుతామని పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. 'తల్లికి వందనం' పథకం కోసం ఇప్పటికే రూ.10,000 కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం, స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు సాధించి రాష్ట్ర ఖ్యాతిని పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా వేదికపై ముఖ్యమంత్రి డప్పు వాయించి అందరినీ ఉత్సాహపరిచారు

# సింగయ్య మృతి కేసు.. జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట

దీనిపై మంగళవారం విచారణ జరిగింది. జగన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో సెక్షన్‌ను బీఎన్ఎస్ కింద 105కు మార్చారని, అందువల్ల తదుపరి చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. మరోవైపు, ప్రభుత్వ తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచేందుకు తమకు రెండు వారాల సమయం కావాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, రెండు వారాల పాటు ఈ కేసులో ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**అసలేం జరిగిందంటే?**

ఇటీవల పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామంలో వైఎస్ జగన్ పర్యటించినప్పుడు ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. జగన్ ప్రయాణిస్తున్న కారు కింద పడి సింగయ్య అనే వృద్ధుడు మరణించారు. మొదట కాన్వాయ్‌లోని మరో వాహనం ఢీకొట్టిందని వార్తలు వచ్చినా, కొద్ది రోజుల తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు కిందే ఆయన పడినట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. ఈ వీడియోల ఆధారంగా పోలీసులు మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని జగన్ హైకోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఆయనకు తాత్కాలిక ఊరట లభించింది

# ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి బీవీ పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తన మాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపిన పట్టాభిరామ్ ఆకస్మిక మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. బీవీ పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా, పేరుగాంచిన ఇంద్రజాలికుడిగా, మానసిక నిపుణుడిగా కూడా తెలుగు ప్రజలకు సుపరిచితులు. అనేక పుస్తకాలు, టెలివిజన్ కార్యక్రమాలు, వేలాది ప్రసంగాల ద్వారా ఆయన సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారు. క్లిష్టమైన మానసిక శాస్త్ర అంశాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సులభమైన శైలిలో వివరించడం ఆయన ప్రత్యేకత.

# సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీలో చరిత్ర సృష్టించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కొనసాగుతోంది. జిల్లాలోని మన్సూర్ నగర్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంత్రి నారాయణ ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి నెలా 1వ తేదీ పెద్ద పండుగలా పింఛన్ల పంపిణీ సాగుతుందని తెలిపారు. ఏపీలో 67 లక్షల మంది కళ్లలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్ల పంపిణీకి ఖర్చు చేస్తున్నామని.. త్వరలోనే రైతులకు రూ.20 వేలు అందిస్తామని వెల్లడించారు. అలాగే ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకానుందన్నారు. తామిచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చి తీరుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, క్రమం తప్పకుండా రూ.4 వేలు చొప్పున పింఛన్లు పంపిణీ చేస్తున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సీఎం చంద్రబాబు పింఛన్ల పంపిణీలో చరిత్ర సృష్టించారన్నారు. వైసీపీ చెడు ఆలోచనలతో తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. మంత్రి నారాయణ రేయింబవళ్లు శ్రమిస్తున్నారని.. ఆయన జిల్లా మంత్రిగా ఉండటం అందరి అదృష్టమని ఎంపీ వేమిరెడ్డి కొనియాడారు. పింఛన్ల పంపిణీ అనంతరం నగరంలోని ఆర్ఎస్ఆర్, వీఆర్ స్కూళ్లను ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ పరిశీలించారు. అలాగే వీఆర్ హైస్కూల్ పిల్లలకు కొద్దిసేపు పాఠాలు భోదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..'నేను ఋషీవ్యాలీ స్కూల్‌లో చదివా. అంతకంటే గొప్పగా వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారు. రూ.లక్షకి పైగా ఫీజులు చెల్లిస్తే కానీ అందని కార్పోరేట్ విద్యని పేద పిల్లలకు ఉచితంగా అందించడం సంతోషం. మూతపడ్డ స్కూల్‌ను అంతర్జాతీయ స్థాయి స్కూల్‌గా తీర్చిదిద్దడం సాధారణ విషయం కాదు. 1050 సీట్లు ఉంటే, 5 వేల దరఖాస్తులు వచ్చాయి. అవకాశం రానివారికి వచ్చే ఏడాది తప్పకుండా అవకాశం కల్పిస్తాం. మంత్రి నారాయణ చరిత్రలో నిలిచిపోతారు. విద్యా వ్యవస్థలో మంత్రి లోకేశ్ విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నారు. ఈ నెల 7న వీఆర్ హైస్కూల్‌ను లోకేష్ ప్రారంభించనున్నారు' అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# కుప్పంలో అలజడి సృష్టించిన మతోన్మాదులు

## - ఎస్పీ కార్యాలయంలో కేసు నమోదు






అక్షర విజేత కుప్పం: కుప్పం పట్టణంలోని కమాతమూరు గ్రామం వద్ద హెూసన్న మినిస్ట్రీస్ సంఘనికి చెందిన న్యాయవాది హరిత ప్రార్థన మందిరం కొరకు భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. కమతమురుకు చెందిన రాజేంద్ర %o/శీ% వీరప్ప, శివ %o/శీ% మునస్వామి మతోన్మాదులు వారితో పాటు కొందరి అల్లరి మూకులతో కలిసి ప్రార్థన భవనంలోకి దూసుకెళ్లి జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేస్తూ, జై శ్రీరామ్, ఆర్. ఎస్. ఎస్ అని గోడ పై రాశారు. ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. అలాగే ఇక్కడ ప్రార్థన జరపటానికి వీల్లేదు అని రెచ్చిపోయారని న్యాయవాది హరిత ఆందోళన వ్యక్తం చేశారు. హరిత కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కుప్పం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మతోన్మాధులు, అల్లరి ముకులను చెదారగొట్టారు. మతోన్మాదులు అల్లరిముకలు చేష్టలతో కుప్పం నియోజకవర్గం క్రైస్తవ సమాజం తీవ్రంగా ఖండించింది. క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిత్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో మతాలకతీతంగా కలిసిమెలిసి ఉంటుంది. మతాలలో చిచ్చు పెట్టాలని కొందరి అల్లరి మతోన్మాదులు వ్యవహరించడం చాలా దారుణం అన్నారు. కుప్పం నియోజకవర్గం అంటేనే ప్రశాంతతకు నిలయంగా ఉందన్నారు. మతాల మధ్య చిచ్చులు పెట్టి అల్లర్లను సృష్టిస్తున్న మతోన్మాదులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. కమతమూరు గ్రామం వద్ద ప్రార్ధన భవనంలో అల్లర్లు సృష్టించిన వారిపై ఇప్పటికే చిత్తూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో కేసు నమోదు అయిందన్నారు. అల్లర్లు సృష్టించిన మతోన్మాదులను అరెస్ట్ చేసేంత వరకు క్రైస్తవ సమాజం పోరాడుతుందన్నారు

## జగన్నాథపురం గ్రామంలో వివిధ అవగాహన కార్యక్రమాలు......

## కోట నందూరు ఎస్సై రామకృష్ణ.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ఏకాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీహారిరాజు మరియు తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవ రావు పర్యవేక్షణలో, కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ టీ. రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి, కోటనందూరు మండలంలోని జగన్నాథపురం గ్రామంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు సైబర్ క్రైమ్ సంబంధిత మోసాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా లోన్ యాప్‌ల పేరిట నకిలీ సంస్థల ద్వారా జరుగుతున్న మోసాలు, వాటి భయానక పరిణామాలు గురించి ప్రజలకు వివరించడమైంది. అలాగే, పోస్కో చట్టం (పి ఓ సి ఎస్ ఓ యాక్ట్) గురించి, పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టపరమైన సమాచారం, శిక్షలు, రక్షణ మార్గాలు గురించి అవగాహన కల్పించి, తల్లిదండ్రులు, యువతకు మార్గదర్శనం అందించబడింది.
ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీస్ శాఖకు తమ సహకారం అందజేశారు. గ్రామ భద్రత, చట్ట సౌహార్దత నెలకొనడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎస్ఐ టీ. రామకృష్ణ తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో చేపడతామని పోలీసులు తెలిపారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీ.వీ.ఎన్. మాధవ్. ఘన సత్కారం...

అక్షర విజేత. మాడుగుల
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పీ వి ఎన్ మాధవ్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మండల సంతోషి సుబ్బలక్ష్మి. మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు మెలిపాక స్వామి. మోడీ 11 ఏళ్ల ప్రోగ్రాం ఇంచార్జి ధనలక్ష్మి.లు మర్యాద పూర్వకంగా కలిసారు. విజయవాడ ఎస్ కన్వేర్షన్. ఫంక్షన్ హాల్ జరిగిన. ఈ కార్యక్రమానికి హాజరైన వీరంతా బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్ కు శుభాకాంక్షలు తెలియ జేసి ఘనంగా సత్కారించారు. బీజేపీ. రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తొ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. మున్ముందు మాధవ్ మరన్ని ఉన్నతమైన పదవులు అవరోదించాలని వారు కోరారు. కాలింగి రామరాజు నాయుడు. మెలిపాక కొండలరావు. గుడెపు ఎర్రిబాబు. నూతన అధ్యక్షుడ్ని కలిసిన వారిలో వున్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు





గోపాలపురం అక్షర విజేత,
తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాస్టర్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రజ్యోతి పాత్రికేయులు అనిల్ కుమార్ మరియు పసుపు సైనికుడు హుస్సేన్ కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ గారు, గ్రామ కమిటీ అధ్యక్షులు జ్యేష్ఠ శ్రీధర్ గారు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమట శ్రీనివాస్ గారు, మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## రజక ఆకాంక్ష సభను జయ ప్రదం చేయండి...

అక్షరవిజేత,భీమవరం:
తూర్పుగోదావరి జిల్లా రాజ మండ్రిలో జూలై 6 తేదీన నిర్వహించనున్న రజక ఆకాంక్ష సభను జయప్రదం చేయాలని ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ కోరారు. భీమవరం పట్టణం పేరంటాల చెరువు ఆదిలక్ష్మి రజక సంఘ భవనంలో నిర్వహించిన పట్టణ రజక నాయకుల సమావేశంలలో రజక ఆకాంక్ష సభ ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించి సంఘ అధ్యక్షులకు పంపిణీ చేసిన అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజమండ్రి నగర రజక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజక ఆకాంక్ష సభకు ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ సి.సావిత్రి సభాధ్యక్షురాలిగా కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురుందేశ్వరి,పాక వెంకట సత్యనారాయణ రాజమండ్రి పార్లమెంటులోని శాసనసభ్యులు శాసనమండి సభ్యులు ప్రభుత్వ నామినేటెడ్ చైర్మన్ డైరెక్టర్లు, రజక కార్పొరేషన్ డైరెక్టర్లు రజక మేధావులు విజ్ఞానవంతులు, ఉద్యోగస్తులు వివిధ రజక సంఘాల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఆల్ ఇండియా ధోబి మహాసంగ్ ఉపాధ్యక్షులు చింతాడ శ్రీనివాస్ మాట్లాడుతూ జూలై 6వ తేదీన రాజమండ్రిలో నిర్వహించనున్న రజక ఆకాంక్ష సభకు పశ్చిమగోదావరి జిల్లా నుండి రజకసంఘ నాయకులు రజక సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈసమావేశంలో ఆల్ ఇండియా ధోబి మహా సంఘం మీడియా కోఆర్డినేటర్ అమనాపు వెంకటేశ్వరరావు ఆదిత్య బాబి రజక సంఘాల నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు దొమ్మేటి సుబ్బయ్య వజ్జిపర్తి గురుమూర్తి గంటి



నాగేంద్ర నేదునూరి గంగాధర్ తిలక్ చించినాడ ప్రసాద్ గరగపర్తి మల్లేశ్వరరావు కంబాల జగదీష్ జామి రమేష్ చించినాడ శ్రీనివాస్ తలుపురి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ సుపరిపాలనపై ఇంటిం టా ప్రచారం... తోట సీతారామలక్ష్మి....





అక్షరవిజేత,భీమవరం:
ఏపీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు భీమవరం నియోజకవర్గంలోని గ్రామాలు వార్డులలో రేపటి నుండి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం పట్టణం 31వార్డు బలుసుమూడీలో నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిచేసుకుని ఎన్నికల హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకు వెళ్తున్నామని భీమవరం నియోజకవర్గంలోని వీరవాసరం భీమవరం మండలాలలోని అన్ని గ్రామాలలోనూ భీమవరం పట్టణంలోని 39 వార్డులలో టిడిపి శ్రేణులు ఇంటింటికి వెళ్లి కరపత్రాన్ని అందజేసి ప్రత్యేక యాప్ నందు ప్రజల అభిప్రాయాలు సలహాలు సూచనలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ,వార్డు టిడిపి కార్యవర్గంతో పాటు క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్చార్జిలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు వితంతువులకు వృద్ధాప్య పింఛన్లను ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సిబ్బందితో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పులూరి చందర్ శేఖర్ బొక్క శ్రీను బొల్లా రాంబాబు గంధం రాధ వీర మల్లు వెంకటరమణ తదిత రులు పాల్గొన్నారు

## పేటలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలో వీధి కుక్కల బెడదను తగ్గించడానికి పురపాలక సంఘం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు, వీధి కుక్కలను పట్టి వాటికి కుటుంబ నియంత్రణ (సర్జరీ) చేయించి, తిరిగి అవి పట్టుబడిన ప్రాంతంలోనే వదిలిపెట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వీధి కుక్కల సంఖ్యను నియంత్రించవచ్చని, తద్వారా పట్టణ ప్రజలకు వాటి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ చర్య పశు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, శాస్త్రీయ పద్ధతిలో చేపట్టబడుతుందని అధికారులు తెలిపారు.

## చిలకలూరిపేట పట్టణంలో ముగ్గురి అరెస్ట్



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని జాగుపాలెం, కొత్త ఓగేరు వాగు బ్రిడ్జి వద్ద గంజాయి తాగుతున్న, విక్రయిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు అరకిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. చిలకలూరిపేట పట్టణ సీఐ పి.రమేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ పి.హాజరత్తయ్య, సిబ్బంది ఈ ఆపరేషన్ నిర్వహించారు. నిన్న, జూన్ 30, 2025 సాయంత్రం చేపట్టిన ఈ దాడుల్లో నిందితులు దాసరి పవన్ సాయి (36), శ్రీనివాస రావు కుమారుడు, కటికల సింగయ్య (21), రమేష్ కుమారుడు,మరియు వేముల దుర్గా ప్రసాద్ (24), వెంకటేశ్వర్లు కుమారుడు పట్టుబడ్డారు. అరెస్ట్ చేసిన నిందితులను ఈరోజు రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు

## పదవీ విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :
నందవరం ఆదర్శ పాఠశాల నందు వాచ్ మన్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన తుమ్మలూరి మస్తానయ్య ను పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో వారు చేసిన ఉత్తమ సేవలను ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు.చేతులు మీదుగా పింఛన్ల పంపిణి..





అక్షర విజేత మాడుగుల
మండలం లొ ముకుందపురం గ్రామంలో మంగళవారం నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి.చేతులు మీదుగా పింఛన్లు పంపిణి జరిగింది ఎంపీడీఓ కొంకి అప్పారావు. మరియు పంచాయతీ కార్యదర్శి పి ప్రసాద్ ఆధ్వర్యంలో మండల నాయకుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై అర్హులైన వారికి పింఛన్లు.అందించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పింఛన్ మంజూరు చేస్తుందని తెలిపారు.అంతకు ముందు ముకుంద పురం గ్రామ దేవత శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండగ పురస్కరించుకొని ఎమ్మెల్యే బండారు అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కర్రి వరాహలరాజు ఎమ్మెల్యే కు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలొ. టీడీపీ మండల అధ్యక్ష కార్యదర్శులు అద్దేపల్లి జగ్గారావు. ఉండూరు దేముడు. మాజీ సీడీసీ చైర్మన్ మజ్జి తాతబాబు. మరియు కూటమి నాయకులు పుప్పాల రమేష్. నందారపు సన్యాసిరావు. మజ్జి లక్ష్మణరావు. సుంకర సింహాచలం నాయుడు.వి జి బి డి వర్మ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి..

### -ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి..



అక్షర విజేత మాడుగుల
కూటమి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించాలని. మాడుగుల నియోజకవర్గ శాసన సభ్యుడు బండారు సత్య నారాయణ మూర్తి. కోరారు మంగళవారం మాడుగుల పంచాయతీ రాజ్ అతిధి భవనంలో పార్టీ శ్రేణులతొ సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహించిన సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమం పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నెల రోజులు పాటు గ్రామాల్లోఈ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. పార్టీ నాయకులంతా కలసి మెలసి ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లొ పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు. మాజీ సీడీసీ చైర్మన్ మజ్జి తాతబాబు. మండల కార్యదర్శి ఉండూరు దేముడు. తెలుగు యువత అధ్యక్షులు వడ్డి రాజ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.




# మూడు రోజులపాటు అల్లూరి జయంతోత్సవాలు....

అక్షరవిజేత,భీమవరం :

భీమవరంలో ఈనెల 2,3,4 తేదీల్లో శ్రీవిజ్ఞానవేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా సమాఖ్య అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి తెలిపారు. మంగళవారం భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. 2వ తేదీన క్విట్ ఇండియా స్థూపం వద్ద జయంత్సవాలను ప్రారంభిస్తామని, 2,3 తేదీల్లో అన్ని విగ్రహాలకు నివాళులు, విద్యార్థులకు పోటీలు, 4న ప్రధాని మోదీ ఆవిష్కరించిన అతిపెద్ద అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వద్ద ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,
మూడు రోజులపాటు భీమవరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లోను ఈ జయంతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భావితరాల్లో ఇటువంటి మహనీయుల చరిత్రలు తెలియచెప్పాలని 35 ఏళ్లుగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వబిలిశెట్టి రామ కృష్ణ, మందిర కార్యదర్శి కుక్కల బాల, జనపాటి మధు సుధన్ రావు, ఫణి తదితరులు పాల్గొన్నారు

# వైద్యులు దైవంతో సమానంవారి సేవలు వెలకట్టలేనివి....

## డా రామకృష్ణ, సీఏ శ్రీకాంత్ గుప్తా, సీఏ ప్రతాప్‌లను సత్కరించిన మార్నింగ్ కాఫీ క్లబ్....

అక్షరవిజేత,భీమవరం :



తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మను ఇస్తారని,వ్యాపారస్తులకు,ప్రభుత్వాలకు వారధి చార్టెడ్ అకౌంటెంట్లు అని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పిఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు, మానేపల్లి వెంకన్నబాబు అన్నారు. మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, సిఎ డే కార్యక్రమాన్ని నిర్వహించి డా నడింపల్లి రామకృష్ణ, లయన్ సీఏ మండా శ్రీకాంత్ గుప్తా, సీఏ గుండా ప్రతాప్ లను సత్కరించారు. క్లబ్ సభ్యులు మాట్లాడుతూ బాధల నుంచి శరీరాన్ని, విపత్తుల నుంచి ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే డాక్టర్లని కొనియాడారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న వైద్యులు దైవంతో సమానమని, వారి సేవలు వ్యాపారంలో సతమత అవ్వుతూ ఉంటె వారి ఆర్థిక లావాదేవీలను సరైన మార్గములో పెట్టేవారే చార్టెడ్ అకౌంటెంట్ అని వారి వెలకట్ట లేనివని కొనియాడారు. కార్య క్రమంలో కారుమూరి సత్య నారాయణ,కనగర్ల రామకృష్ణ, బొండా హనుమంతరావు, కొల్లేపర్ల సుబ్బారావు, బాయ్స్ శ్రీనివాస్, చవ్వ శ్రీనివాస సుబ్బారావు, కోట్ల నాని, బొడ్డు వాసు, బొండాడసుబ్బారావు,మానేపల్లి చిన్నారావు, కురిశెట్టి సతీష్, కారుమూరి బధరి,సభ్యులు పాలుగొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం.

అక్షర విజేత / బుట్టాయగూడెం.



సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా నిర్విరామంగా కొనసాగించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అవ్వా తాతలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి నెల మొదటి రోజున అర్హులైన వారందరికీ పెన్షన్ల నగదును అందించాలని అధికారులందరికీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చైర్మన్ బొరగం శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వై. కొండల్ రావు , పోలవరం క్లస్టర్ ఇంచార్జ్ కొండబాబు పాల్గొన్నారు.

# ఎంపీ పుట్టా మహేష్‌ను కలసిన శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.

అక్షర విజేత / బుట్టాయగూడెం.



శాప్ డైరెక్టర్ గా కొవ్వాసి జగదీశ్వరి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్ట మొదటి సారిగా ఏలూరు లోని ఎంపీ కార్యా లయంలో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాప్ సహకారం తో జిల్లా లోని అన్ని మైదానాలను అభివృద్ధి చేస్తామని, క్రీడా కారులకు తగిన ప్రోత్సాహకాన్ని అందించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.క్రీడలకు అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తామని ఎంపీ హామీ ఇచ్చారని జగదీశ్వరి అన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దివ్య.

అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం సంక్షేమ ఫలాలతో నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపాలని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంది.ప్రతి పథకం అర్హత ఉన్న పేదోడి ముంగిట నిలవాలన్న సంకల్పం చూపిస్తున్న ప్రభుత్వ విఫ్ యనమల దివ్య క్షేత్ర స్థాయిలో పథకాల అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూనే ఉన్నారు.ఇవాళ వర్షం పడుతున్నా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ పరిశీలనకు తేటగుంట పంచాయితీ గవరపేటకు యనమల దివ్య వచ్చారు.పంచాయితీ మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు ఆధ్వర్యంలో సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల గవరపేట్లో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు



అందజేసారు.ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్ లో మరిన్ని పథకాలొస్తాయని రాజకీయాలకు సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా నిరుపేదలందరకీ సంక్షేమ ఫలాలు అందజేస్తామన్నారు.సీనియర్ నేత చింతంనీడి అబ్బాయి,గజ్జి రాంబాబు,కొల్లి



సత్యనారాయణ, చామంతి సత్తిబాబు,పప్పు నవీన్ ,తమరాన వరలక్ష్మీ రామకృష్ణ,కాపారపు అబ్బులు,అత్తి అచ్యుత రావు,ములికి సూరిబాబు,గవరపేట నాయకులు ములికి శ్రీను,కటారి శివ,కటారి దుర్గా బాబు,నల్లబ్బాయి,రమణ, ములికి రమణ,ములికి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోసే దేవుడు వైద్యుడు....

## - డాక్టర్స్ డే సందర్భంగా డా గోపాలకృష్ణంరాజు, డా. ఎన్. శంకర్ కుమార్ వర్మ, డా మల్లీశ్వరి మరియు చార్టెడ్ అకౌంట్ కె. ఎస్. ఎన్ రాజు లకు సత్కారం....

అక్షరవిజేత,భీమవరం :

మన దేశంలో వైద్యులంటే ప్రజలకు ఒక నమ్మకం, ఒక విశ్వాసమని, ప్రాణాలు పోసే దేవుడు వైద్యుడని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి బొండా రాంబాబు, అల్లు తులసి ప్రసాద్, కనగర్ల రామకృష్ణ అన్నారు. భీమవ రం జెపి రోడ్డులోని జెపి కం ప్యూటర్స్ దగ్గర మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,చార్టెడ్ అకౌంటెంట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డా ఎం గోపాల కృష్ణంరాజు, డా ఎన్ శంకర్ కుమార్ వర్మ,డా.చుండూరి మల్లీ శ్వరి,లయన్ సి ఎ కేఎస్ ఎన్ రాజులను సత్కరించారు. క్లబ్ సభ్యులు మాట్లాడుతూ వైద్యులకు రోగి మధ్య బలమైన బంధం ఉంటుందన్నారు. సత్కార గ్రహీతలు మాట్లాడుతూ సమాజంలో అత్యంత పవిత్రమైన కీలకమైన వృత్తి వైద్యమని, ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధ వుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని అన్నారు. మనిషికి ఎంత సంపద ఉన్నాదాన్ని అను భవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృథాయేనని, అనారోగ్యంతో బాధ పడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందన్నారు. వైద్యు లను 'వైద్యో నారాయణో హరి' అంటూ గౌరవిస్తారని, ఈ వృత్తికి సమాజంలో ప్రథమస్థానం ఉందని, తల్లిదండ్రుల్లో ఎక్కువ మంది తమ పిల్లలను డాక్టర్ కమ్మని ప్రోత్సహిస్తూ ఉంటారని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డా చుండూరి మల్లీశ్వరి అన్నారు. ఇతరుల ప్రాణాలు నిలిపే అవకాశం డాక్టర్ వృత్తికి మాత్రమే ఉందని, పెరుగుతున్న కాలానికి అనుగుణంగా వైద్యుల సంఖ్య మెడికల్ కళాశాలల సంఖ్య కూడా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా మహమ్మారి లాంటి ఆరోగ్య సంక్షోభం సమయంలో వైద్యులు సమాజానికి రక్షణ కవచంగా నిలిచారని, దేశం కోసం అహర్నిశలు శ్రమించే వైద్యులను గౌరవించు కోవడానికి వారి



త్యాగాలను గుర్తించడానికి మరియు వ్యాపారాలలో తలమునకలై ప్రభుత్వానికి వ్యాపారస్తులకు వారధిగా వుంటూ సేవలు చేస్తున చార్టెడ్ అకౌంట్స్ ఎంతో ధన్యులు అని అందుకే ఈ రోజును కేటాయిం చారని అన్నారు.కార్యక్రమం లో నడింపల్లి మహేష్, విశ్వ నాథ రాజు,గోపి శెట్టిమురళి,ఆదిత్య కృష్ణం రాజుసభ్యులు పాలుగొన్నారు

# భారత దేశ మూలవాసుల బహుజనుల దళిత/ గిరిజనుల రక్షక కవచం

**అంబేద్కర్ రాజ్యాంగం"ను మార్చాలని చూస్తున్న ఆర్ఎస్ఎస్/బీజేపీ కుట్రలను తిప్పి కొట్టండి**

**సోషలిస్ట్ (సామ్యవాద) %థ% సెక్యులర్ (లౌకిక) భావనలు భారత (అంబేద్కర్ ) రాజ్యాంగానికి "జీవం ఊపిరి "ప్రాణవాయువులు"**

**సదరు భావనలు పదాలను తొలగించాలనడం ఆర్ ఎస్ ఎస్ శృతిమించిన మనువాద హిందూ మతోన్మాద/ తీవ్రవాద వైఖరికి ప్రతీక**

**విశ్వ విఖ్యాత అంబేద్కర్ రాజ్యాంగానికి ...ప్రమాద /మరణ ఘంటికలు ( డేంజర్/ డెత్ బెల్స్) మోగిస్తున్న ఆర్ ఎస్ ఎస్ ను తెర వెనుక నుండి నడిపిస్తున్న బిజెపి**

**మోడీ %థ% అమిత్ షా మనువాద / హిందూ మతోన్మాద వైఖరి ...అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి %థ% భారత ప్రజాస్వామ్య పిపాసకు పొంచి ఉన్న ముప్పు / గండం**

**భారత ప్రజాస్వామిక వాదులు %థ% అంబేద్కర్ వాదులు బీజేపీ/ మోడీ/ అమిత్ షా కుట్రలను తిప్పి కొట్టాలి.**

**ముఖ్యంగా దేశ మూల వాసులు, బహుజనులు దళిత గిరిజనులు వారికి రక్షణ కవచం రాజ్యాంగ రక్షణకు నడుం బిగించాలివచ్చే ఎన్నికల్లో బీజేపీని సాగనంపాలి**

అక్షర విజేత చిలువూరు:

ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ పిలుపు అవనిపై త్యాగానికి నిలువెత్తు నిదర్శనం మహనీయులు ప్రపంచ మేధావి మానవ హక్కుల విధాత అంబేద్కర్ మేధస్సు నుండి సుమారు 3 సం.ల సుదీర్ఘకాల మేధోమథనం ఫలితంగా ఉద్భవించిన అంబేద్కర్ మానస పుత్రిక ( బ్రెయిన్ చైల్డ్) విశ్వ విఖ్యాత భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆర్ఎస్ఎస్ %థ% బీజేపీ మనువాద %థ% హిందూ మతోన్మాద వైఖరి విశ్వ విఖ్యాత అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రమాద %థ% మరణ ఘంటికలు మోగిస్తున్నదని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ అన్నారు. రాజ్యాంగ పేటిక నుండి సోషలిస్ట్ %థ% సెక్యులర్ పదాలను / భావనలను తొలగించాలన్న ఆర్ ఎస్ ఎస్ వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. సదరు భావనలు రాజ్యాంగానికి %థ% భారత ప్రజాస్వామ్య పిపాసకు/ తత్వానికి ప్రాణవాయువు/ఊపిరి జీవం అని



ప్రపంచంలో అన్ని దేశాలు అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందులోని సార్వజనీయతను సమానత్వాన్ని విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని.కొనియాడుతుంటే కీర్తిస్తుంటే ఆర్ ఆర్ ఆర్, బీజేపీ మోడీ/ అమిత్ షా లు అందుకు విరుద్ధంగా ప్రవర్తిసూ రాజ్యాంగ తత్వానికి / పిపాసకు తూట్లు పొడవాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.భారత దేశ మూల వాసుల / బహుజనుల/ దళిత/ గిరిజనుల ఓట్లతో గద్దెనెక్కి వారికి రక్షణ కవచం లాంటి అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలని ...దాని స్థానంలో ఆధునిక మనువాదాన్ని అమలు చేయాలని బీజేపీ / మోడీ ప్రభుత్వం చూస్తోందని అన్నారు. దేశ మూలవాసులు



బహుజనులను బానిసలుగా మార్చి వారి మనుగడను ప్రశ్నార్థకం చేయాలని చూస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని వచ్చే ఎన్నికల్లో బీజేపీ కి గుణపాఠం చెప్పాలని / సాగనంపాలని తద్వారా తమకు రక్షక కవచం లాంటి అంబేద్కర్ రాజ్యాంగానికి రక్షకులుగా తామే నిలవాలని పిలుపునిచ్చారు.

# ఇండియన్ క్రిస్టియన్ డే సెలబ్రేషన్స్

అక్షర విజేత మంగళగిరి:

పార్కు రోడ్ , ఇమ్మానుయేలు చర్చి నందు , క్యాపిటల్ రీజియన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు , పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలునిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు శకం 52 వ సంవత్సరం లో యేసు క్రీస్తు శిష్యులలో ఒకరైన తోమా గారు భారత దేశానికి వచ్చి సేవ చేశారని , క్రీస్తు ప్రేమను , రక్షణ ను ప్రకటించారని , కాగా 72 వ సంవత్సరం జూలై నెల లో కొందరు దుండగుల చేతిలో యేసు కోసం హత సాక్షి అయ్యి ప్రాణ త్యాగం చేశారని , వారిని జ్ఞాపకం చేసుకుంటూ ఇండియన్ క్రిస్టియన్ డే గా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు ఇంకా ఈకార్యక్రమంలో పలువురు దైవ సేవకులు పిల్లి దయా రత్న కుమార్ , బేతాళ సాల్మన్ రాజు , కడియం బుజ్జి బాబు , మాతంగి భాస్కర రావు , గుర్రాల దేవ రాజు తదితరులు పాల్గొన్నారు .



# ఎబివిపిఆధ్వర్యంలోప్రైవేట్ హాస్టల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి....

**-అఖిల భార తీయ విద్యార్థి పరిషత్ భీమవరం విభాగ్ కన్వీనర్ కాయిత డిన్ను చందు... వినతిపత్రం అందజేత....**








అక్షరవిజేత,భీమవరం:
అఖిల భారతీయ విద్యార్థి పరి షత్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శాఖ ఆధ్వర్యంలో ఈరోజు విష్ణు కళాశాల సౌత్ గేట్ దగ్గర ఉన్న విజయ ఆది త్య ప్రైవేట్ బాయ్స్ హాస్టల్ లో ఆడపిల్లలు కూడా వసతి కల్పించడం జరిగింది దీని వల్ల ఆడపిల్లలు అనేక రకమైన ఇబ్బందులు పడుతున్నారు ఇది ఒకటే కాక అక్కడున్న ఏ యొక్క ప్రైవేట్ హాస్టల్ కి ఏ రకమైన ప్రభుత్వ అనుమ తులు లేవు ప్రభుత్వ నియ మిబంధలో వ్యతిరేకంగా ఈ హాస్టల్స్ నడపడం జరుగు తుంది. ఈ ప్రైవేట్ హాస్టల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డి.ఎస్.పి జై సూర్యకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఒక హాస్టల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అదేవిధంగా హాస్టల్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భార తీయ విద్యార్థి పరిషత్ భీమవరం విభాగ్ కన్వీనర్ కాయిత డిన్ను చందు మాట్లా డుతూ ఆంధ్ర ప్రదేశ్ లోనే పేరుగాంచిన ఉన్నతమైన విద్యాసంస్థలు భీమవరం జరిగింది ఇక్కడ విద్యను అభ్యసించడానికి రాష్ట్రాల నలుమూల నుండి విద్యా ర్థులు వస్తున్నారు. ఇది ఆస రాగా తీసుకున్న ప్రైవేట్ హాస్టల్స్ వారు విద్యార్థులు దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు కానీ విద్యా ర్థులకు ఎటువంటి సరైన సదుపాయాలు కల్పించట్లా అది ఒకటే కాక నూతనంగా బాయ్స్ హాస్టల్ లో ఆడపిల్లలు కి వసతి ఇవ్వడం జరిగింది దీనివల్ల అక్కడ ఉన్న ఆడ పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఏ ఒక్క చిన్న ఇబ్బంది జరిగిన ఎవరు బాధ్యత వహిస్తారని అనేది కూడా ప్రశ్నించడం జరి గింది.ఇది ఒకటే కాక ఎవరైతే ఈ యొక్క హాస్టల్ యాజ మాన్యం ఉందో వాళ్ళ పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ రాయి వెంకట్ దుర్గా సాయి, నగర కార్యదర్శి జగదీష్, జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ గొర్లి మణికంఠ, సాయి కృష్ణ, సన్నీ, రోహిత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం రేపటి నుండి ప్రారంభం

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం రేపటి నుండి ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో, నియోజకవర్గంలో గత సంవత్సర కాలంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు.

**కార్యక్రమ షెడ్యూల్**

- మొదటి రోజు: చిలకలూరిపేట పట్టణం
- రెండవ రోజు: యడ్లపాడు మండలం
- మూడవ రోజు: రూరల్ మండలం
- నాలుగో రోజు: నాదెండ్ల మండలం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పత్తిపాటి పుల్లారావు నియోజకవర్గ పరిశీలకురాలు దాసరి ఉషారాణి , మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకం కానున్నారు.

**ముఖ్య ఉద్దేశ్యం**

ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, మరియు ముఖ్య నాయకులు మై టిడిపి యాప్ ద్వారా నమోదు కార్యక్రమం చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల్లో గల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు , పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , పట్టణ ప్రధాన కార్యదర్శి ముద్దమాల రవి , చిలకలూరిపేట మండలం పార్టీ అధ్యక్షులు జవాజి మదన్ , నాదెండ్ల



మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ , యడ్లపాడు మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా , బెజ్జం రవి , తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీకి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు

# చేవూరు, రావూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది

గుడ్లూరు, :
చేవూరు,రావూరు ఆర్ ఎస్ కె పరిధిలోని గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం .ఈ కార్యక్రమంలో పంట సాగుదారుని హక్కు దృవీకరణ పత్రం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఎవరయితే సెంటు భూమి వారి పేరు మీద కూడా లేకుండా ఉన్నా వారు భూమి ఉన్న వారి దగ్గర తాత్కాలికంగా భూమి తీసుకొని పంట సాగు సాగుచేయుచున్న సాగుదారునికి ప్రభుత్వం మరియు వ్యవసాయశాఖ నుండి లభించే సువర్ణావకాశం పంట సాగుదారుని హక్కు దృవీకరణ పత్రం. పంట సాగుచేసే నిజమైన రైతుకి హక్కు కల్పించాలి అన్న ఉద్దేశ్యంతో సాగుదారుని హక్కు దృవీకరణ పత్రం పద్ధకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. దీనిద్వారా కౌలు రైతు ప్రభుత్వం నుండి లభించే పంట నష్ట పరిహారం, పంట భీమా , అన్నదాత సుఖీభవ పథకం మరియు కొనుగోలు కేంద్రాల ద్వారా పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మన మండలానికి పంట సాగుదారుని హక్కు దృవీకరణ పత్రంల టార్గెట్ ఈ సంవత్సరానికి 1092 ఇవ్వడం జరిగినది. కావున ఎవరైతే భూమి లేని కౌలు రైతులు భూ యజమాని తో అగ్రిమెంట్ చేసుకొని మీ మీ రైతు సేవా కేంద్రం నందలి గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించి గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా సిసిఆర్సి పొందవలసినదిగా



మనవి. కౌలు రైతులు ఈసదవకాశాన్ని సద్వినియోగించుకోవాలసినదిగా మనవి చేశారు. ఈకార్యక్రమములో గ్రామ నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు పి.రఘు , పి. శైలజ ఏఎంసి నుండి రెప్రజెంటేటివ్ అనీల్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







కందుకూరు,
కందుకూరు పట్టణ పరిధిలోని ఆనందపురం గ్రామంలో మంగళవారం ఉదయం మోపాడు ఆయకట్టు పరిధిలోని పల్లెవాగులో పూడికతీత కార్యక్రమంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.మోపాడు చెరువు ఆయకట్టు పొలాలకు చెరువు నుంచి నుంచి కాలువల ద్వారా పొలాలు నీరు చేరేందుకు కాలువల్లో పూడిక తీసి, రైతుల పంట పొలాలకు నీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు.మోపాడు మరియు మాచవరం ఆయకట్టు పరిధిలోని 7 పంట కాలువల్లో పూడిక తీయడం కోసం 43 లక్షలు రూపాయల నిధులను కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు..కూటమి ప్రభుత్వంలో రైతుల పంటకు పెట్టుబడి సాయం కింద త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20,000 రూపాయలు అందించినట్లు ఎమ్మెల్యేగా తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వయంగా జేసీబీ తో పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వి ఆర్ కోట సప్లై ఛానల్ అధ్యక్షుడు తల్లపనేని రవీంద్రబాబు, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు తల్లపనేని మురళి, దామా మాధవరావు, రావుల నారాయణ, వడ్డెళ్ళ వెంకట్రావు మందలపు కోటేశ్వరరావు, మాదాల రవి తోకల మాల్యాద్రి, రావుల రవి, సూర్య వినోద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# నాదెండ్ల డీటీగా షేక్ సల్మాన్



అక్షర విజేత నాదెండ్ల
నాదెండ్ల ఉప తహశీల్దారుగా షేక్ సల్మాన్ నేడు బాధ్యతలు చేపట్టారు. పల్నాడు జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి ఆయన నాదెండ్లకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సల్మాన్ ను తహశీల్దార్ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది అభినందించారు. అదే సమయంలో తహశీల్దార్ ను కలవడానికి వచ్చిన మండలంలోని కూటమి నేతలు సల్మాన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. బదులుగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు

# నూతన తాసిల్దారును సన్మానించిన కూటమి నేతలు



అక్షర విజేత నాదెండ్ల
నాదెండ్ల తహశీల్దారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్. చంద్రశేఖర్ ను మండలంలోని కూటమి పార్టీల నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గ్రామాల వారీగా నేతలను పరిచయం చేశారు. అనంతరం తహశీల్దారును దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. రెవిన్యూ సేవలు రైతులకు, అర్జీదారులకు సకాలంలో అందేలా చూడాలని వారు ఆయనను కోరారు. కార్యాలయానికి వచ్చే వారికి సాధ్యమైనంత తక్కువ సమయంలో సమస్య పరిష్కారం అయ్యేలా చూడాల్సిందిగా ఆయనకు సూచించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. తహశీల్దారును కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, నాదెండ్ల పిఏసీఎస్ మాజీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, చిలకలూరిపేట పురపాలక సంఘం ప్రతిపక్ష నాయకులు గంగా శ్రీనివాసరావు, రైతు సంఘం. రాష్ట్ర కమిటీ నాయకులు గుఱ్ఱం నాగ పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు మురుకుట్ల సాంబశివరావు, రామాంజనేయులు, అల్లం సాంబశివరావు, చుండు అనిల్, సాయి, ఇతర నాయకులు ఉన్నారు.

# రైతులు పొగాకు పంట సాగు విస్తీర్ణం తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

తర్లుపాడు
మండలం లోని తాడివారిపల్లి మరియు మంగళకుంట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్న దేవి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు పొగాకు పంట సాగు విస్తీర్ణం తగ్గించి,ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు.గత సంవత్సరం ప్రభుత్వం వారు పొగాకు సాగు తగ్గించే విధంగా వ్యవసాయశాఖ మరియు టొబాకో బోర్డు వారి సమన్వయం తో రైతులకు అవగాహన కల్పించినప్పటికీ,అధిక విస్తీర్ణంలో సాగుచేసిన రైతులు పంట అమ్ముకోవడానికి ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.కావున రైతులందరూ వాణిజ్య పంటలు విస్తీర్ణం తగ్గించి, మెట్ట పంటలు కంది,మినుము,పెసర,మొక్కజొన్న,సజ్జ,జొన్న, నువ్వులు,కొర్ర సాగుచేయాలని తెలిపారు. మెట్ట పంటలు సాగుచేయటవలన తక్కువ పెట్టుబడి,తక్కువ శ్రమతో దిగుబడులు పొందవచ్చని తెలియజేశారు. అదే సమయంలో ప్రభుత్వం వారు ప్రకటించే కనీస మద్దతు ధరలకు సకాలంలో అమ్ముకోవచ్చని చెప్పారు.రైతులు తప్పనిసరిగా పంటమార్పిడి చేసుకోవాలని, పంట మార్పిడి చేయుటవలన నేల స్వభావ%శీ% మెరుగుపడి, పురుగులు మరియు తెగుళ్లు వ్యాప్తి తగ్గుతాయని వివరించారు. ఖరీఫ్ పంటల భీమా పథకం, కౌలు రైతుల గుర్తింపు కార్డులు జారీ గురించి అవగాహన కల్పించారు.అనంతరం పెసర సాగుచేసిన పొలాలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో %ఎ=ా% మస్తాన్నయ్య, %ూా% అనూష, %ూజుూ% దేవేంద్ర గౌడ్, %ూూా% గురవయ్య, రైతులు పాల్గొన్నారు.

# పోట్లూరు గ్రామంలో పోలేరమ్మకు సద్దులు

గుడ్లూరు మండలంలోని పోట్లూరు గ్రామంలో గత మూడు రోజులుగా పోలేరమ్మ అమ్మవారికి గ్రామస్తులు సద్దులు కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు సకాలంలో పడాలని కోరుతూ గ్రామంలో మహిళలు సద్దులు పెట్టడంతో పాటు పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పులిపాటి ఈశ్వరయ్య, ఆ గ్రామ నాయకులు వెంకటేశ్వరరాజు పరిశీలించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్డింగ్ రామ రాజు, రోసిరాజు, నాగరాజు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ఏపీ బీజేపీ కొత్త అధ్యక్షులు మాధవ్‌ను కలిసిన రూరల్ కన్వీనర్ ఆకుల శ్రీధర్.

కడియం,
ఆంధ్రప్రదేశ్ బీజేపీకి నూతన అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా విజయవాడలోని కన్వెన్షన్ హాల్ లో జరిగిన అధ్యక్ష బాధ్యతల బదలాయింపు కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్, కడియం మండల బీజేపీ అధ్యక్షుడు బొరుసు సుబ్రహ్మణ్యం మాధవ్ ను కలిసి బోన్సాయ్ మొక్కను బహూకరించి శు భాకాంక్షలు తెలిపారు. బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా మాధవ్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి తాము కృషి చేస్తామని వారు తెలిపారు. అలానే పార్టీలో మాధవ్ తో చిరకాలంగా తమకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

